www.aksharadarbar.com
బుధవారం 16, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :214 | పేజీలు : 05 | వెల : 05

వనదేవతలను దర్శించుకున్న మంత్రి సురేఖ

కుటుంబ సమేతంగా అమ్మవార్లకు మొక్కులు

2

టార్గెట్ కొండా!

మంత్రి పదవి నుంచి సురేఖను తప్పించాలనే దిశగా అడుగులు

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సొంత పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు టార్గెట్ చేశారా ? వరుస వివాదాలతో హైకమాండ్‌లోనూ అసంతృప్తి నెలకొంటుందా ? కేబినెట్ నుంచి అధిష్టానం ఆమెను తప్పించే అవకాశం ఉంటుందా ?. ఈ ప్రశ్నలన్నింటికీ కాంగ్రెస్ వర్గాల నుంచి పాజిటివ్ సమాధానమే వస్తోంది. కొంతకాలంగా వరుస వివాదాల్లో చిక్కుకున్న సురేఖ.. అటు ప్రభుత్వం, ఇటు పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖ వ్యవహారశైలిని సొంతపార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఇబ్బందిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో సురేఖపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ పెద్దలకు ఫిర్యాదులు చేశారు. తాజాగా ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురైదుగురు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ కలవడం కాంగ్రెస్‌లో కలకలంరేపింది. తమ నియోజకవర్గాల్లో మంత్రి సురేఖ జోక్యం తగ్గించాలని వారు కోరడం పొలిటికల్ గా హాట్ టాపిక్ అవుతోంది. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న సంకేతాలు అందుతున్న నేపథ్యంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు మంత్రి కొండా సురేఖకు ప్రతికూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకుల అంచనా. అయితే.. పార్టీలోని పెద్దల అనుమతి లేకుండా ఏకంగా మంత్రిపై ఉమ్మడి జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు, నేతలు రాష్ట్ర వ్యవహరాల ఇన్‌చార్జికి ఫిర్యాదు చేస్తారా ? అనేది చర్చనీయాంశమైంది. సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని కొందరు పెద్దల ఆమోదంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఆమెపై ఫిర్యాదులు చేస్తున్నారని పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- ఇప్పటికే ఫైర్ బ్రాండ్ పై టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలకు సొంత పార్టీ నేతల ఫిర్యాదులు
- తాజాగా దీపాదాస్ మున్షీని కలిసిన కొందరు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ
- వరుస వివాదాల నేపథ్యంలో హై కమాండ్‌లోనూ తీవ్ర చర్చ
- త్వరలోనే కేబినెట్ విస్తరణ అంటూ సంకేతాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కాకరేపుతున్న తాజా పరిణామాలు
- తెలంగాణ పాలిటిక్స్‌లోనూ హాట్ టాపిక్‌గా కొండా ఎపిసోడ్

02

ఏపీకి పోవాల్సిందే..

- హైకోర్టులో ఐఏఎస్‌లకు చుక్కెదురు
- బదిలీ అయిన స్థానంలో రిపోర్ట్ చేయాలనీ ఆదేశాలు
- లంచ్ మోషన్ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన ఉన్నత న్యాయస్థానం
- ఆమ్రపాలి సహా నలుగురు ఆఫీసర్లను రిలీవ్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం

04

విషాదం

- మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..
- ఉసిరికపల్లి వద్ద వాగులో కారు బోల్తా ...
- ఘటనా స్థలంలోనే ఏడుగురి దుర్మరణం
- మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ వ్యక్తి
- డ్రైవర్‌కు తీవ్రగాయాలు.. దవాఖానలో చికిత్స

02

జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అరుదైన ఘనత

03

అర్హులైన జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు

- దీపావళి నాటికి సానుకూల నిర్ణయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి
- అకాడమీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, జర్నలిస్టు సంఘాలు, సొసైటీల బాధ్యుల సమావేశం

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

టార్గెట్ కొండా!

మంత్రి పదవి నుంచి సురేఖను తప్పించాలనే దిశగా అడుగులు

- ఇప్పటికే ఫైర్ బ్రాండ్ పై టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలకు సొంత పార్టీ నేతల ఫిర్యాదులు
- తాజాగా దీపాదాస్ మున్షీని కలిసిన కొందరు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ
- వరుస వివాదాల నేపథ్యంలో హై కమాండ్‌లోనూ తీవ్ర చర్చ
- త్వరలోనే కేబినెట్ విస్తరణ అంటూ సంకేతాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కాకరేపుతున్న తాజా పరిణామాలు
- తెలంగాణ పాలిటిక్స్‌లోనూ హాట్ టాపిక్‌గా కొండా ఎపిసోడ్

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సొంత పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు టార్గెట్ చేశారా ? వరుస వివాదాలతో హైకమాండ్‌లోనూ అసంతృప్తి నెలకొంటుందా ? కేబినెట్ నుంచి అధిష్టానం ఆమెను తప్పించే అవకాశం ఉంటుందా ?. ఈ ప్రశ్నలన్నింటికీ కాంగ్రెస్ వర్గాల నుంచి పాజిటివ్ సమాధానమే వస్తోంది. కొంతకాలంగా వరుస వివాదాల్లో చిక్కుకున్న సురేఖ.. అటు ప్రభుత్వం, ఇటు పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖ వ్యవహారశైలిని సొంతపార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఇబ్బందిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో సురేఖపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ పెద్దలకు ఫిర్యాదులు చేశారు. తాజాగా ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురైదుగురు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ కలవడం కాంగ్రెస్‌లో కలకలంరేపింది. తమ నియోజకవర్గాల్లో మంత్రి సురేఖ జోక్యం తగ్గించాలని వారు కోరడం పొలిటికల్ గా హాట్ టాపిక్ అవుతోంది. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న సంకేతాలు అందుతున్న నేపథ్యంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు మంత్రి కొండా సురేఖకు ప్రతికూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకుల అంచనా. అయితే.. పార్టీలోని పెద్దల అనుమతి లేకుండా ఏకంగా మంత్రిపై ఉమ్మడి జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు, నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జికి ఫిర్యాదు చేస్తారా ? అనేది చర్చనీయాంశమైంది. సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని కొందరు పెద్దల ఆమోదంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఆమెపై ఫిర్యాదులు చేస్తున్నారని పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది.

- విచారణలో కేసులు

మంత్రి కొండా సురేఖ తీరు కాంగ్రెస్ పార్టీకి సమస్యగా మారుతుందనే ప్రచారం జరుగుతోంది. కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో అక్కినేని నాగ చైతన్య, సమంతపై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. జాతీయస్థాయిలో ఈ అంశం చర్చకు దారి తీసింది. సురేఖ వ్యాఖ్యలను టాలివుడ్, పార్టీలకు అతీతంగా ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. దీంతో ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. సమంత విషయంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వయంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ రంగంలోకి దిగినా ఈ వివాదానికి తెరపడలేదు. ఈ వివాదాన్ని ఇంతటితో వదిలేయాలని కోరినప్పటికీ అక్కినేని నాగార్జున వెనక్కు తగ్గలేదు. కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన కేసుపై కూడా నాంపల్లి కోర్టులో విచారణ నడుస్తోంది.

- మాట్లాడిన పార్టీ పెద్దలు

దసరా సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ మండలం దర్మారంలో మంత్రి కొండా సురేఖ వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై వివాదం తలెత్తింది. ఈ ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫొటో లేదని ఆయన మద్దతుదారులు ఫ్లెక్సీని చించేశారు. ఫలితంగా మంత్రి వర్గీయులు, ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో మొదట మంత్రి అనుచరులపై కేసు నమోదు కావడం, కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో కొండా మద్దతుదారులు ధర్మారం వద్ద రాస్తారోకో నిర్వహించడం, మంత్రి సురేఖ ఆ రాస్తారోకో వద్ద నుంచి ఆటోలో గీసుకొండ పోలీసు స్టేషన్ కు చేరుకోవడం, ఇన్ స్పెక్టర్ సీటులో కూర్చోవడం, పోలీస్ అధికారులపై సీరియస్ కావడం జరిగింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో ప్రభుత్వం, పార్టీ పెద్దలు కొండా సురేఖతో ఫోన్ లో మాట్లాడి ఇంతటితో వదిలేయాలని, గొడవ వద్దని చెప్పినట్లు వార్తలు వెలువడ్డాయి. ఫైర్ బ్రాండ్ లీడర్ గా ఉన్న కొండా సురేఖ ఎక్కడా తగ్గకుండా మాట్లాడుతారని, ఆమెకు ఎదురించి మాట్లాడే ధైర్యం ఉందనేది టాక్. అయితే ఇప్పుడు ఈ వ్యవహారశైలి వివాదాల్లోకి నెడుతోందనే చర్చ జరుగుతుంది.

- గుర్రుగా కొందరు నేతలు

దేవాదాయశాఖ మంత్రిగా సురేఖ ఉండటంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రధాన ఆలయాలకు తమ అనుచరులనే చైర్మన్లుగా నియమించేందుకు సురేఖ ప్రయత్నిస్తున్నారనే వార్తలతో జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఆమె వైఖరిపై గుర్రుగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. వివిధ నియోజకవర్గాల్లోని నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ మంత్రితో స్థానిక ఎమ్మెల్యేలకు విబేధాలు నెలకొన్నట్లు పార్టీలో చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు మంత్రి సురేఖపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీకి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తమను కొండా వల్ల ఇబ్బంది ఉందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు సురేఖ మంత్రి పదవికి ఇబ్బందిగా మారవచ్చనే చర్చ పార్టీలో మొదలైంది. పార్టీలోని కొండా ప్రత్యర్థులు వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తున్నారనే ప్రచారం జరుగుతుంది.

వన దేవతలను దర్శించుకున్న మంత్రి సురేఖ

కుటుంబ సమేతంగా అమ్మవార్లకు మొక్కులు

అక్షరదర్బార్, ములుగు : మేడారంలోని వన దేవతలు సమ్మక్క– సారక్కలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దంపతులతోపాటు కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడితో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టువదలదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క మేడారం ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

వనదేవతలకు మొక్కులు సమర్పిస్తున్న మంత్రి కొండా సురేఖ

ఘోర రోడ్డు ప్రమాదం..

- మెదక్ జిల్లా ఉసిరికపల్లి వద్ద వాగులో కారు బోల్తా..
- ఘటనా స్థలంలోనే ఏడుగురి దుర్మరణం
- మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ వ్యక్తి
- డ్రైవర్‌కు తీవ్రగాయాలు.. దవాఖానలో చికిత్స

అక్షరదర్బార్, మెదక్ : మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. శివంపేట మండలం ఉసిరికపల్లి వద్ద రత్నాపూర్ వాగులో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ వ్యక్తి ఉన్నారు. వీరంతా పాముతండాకు చెందినవారుగా గుర్తించారు. డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు దవాఖానకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ప్రమాదంలో కారు బాగా నుజ్జునుజ్జయింది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనాస్థలంలో ఉన్న మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులంతా.. ఒకే కుటుంబానికి చెందిన వారు కావటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతమంతా విషాదం నెలకొంది.

అవకాశం ఇస్తే ప్రజా సేవ చేస్తా..

- ప్రజల కోరిక మేరకు ఈ నిర్ణయం...
- ప్రజా సమస్యలపై ఎంతో పోరాటం చేశా...
- స్పష్టమైన అవగాహన ఉంది...
- యువజన నాయకుడు తరుణ్ నాయక్..

అక్షర దర్బార్, కేసముద్రం : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ సర్పంచిగా పోటీచేసి గెలుస్తానని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు తరుణ్ నాయక్ అన్నారు.బుధవారం కేసముద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు..సబ్ స్టేషన్ తండా గ్రామ ప్రజల కోరిక మేరకు ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.సబ్ స్టేషన్ తండా అభివృద్ధి విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించానని గుర్తుచేశారు.ఐదేళ్ళ పాటు గత ప్రభుత్వంలో మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యే , జడ్పీటీసీ దగ్గర నుండి గ్రామంలోని అన్ని వార్డులనూ అభివృద్ధి పథంలో నిలిపానని స్పష్టం చేశారు.అనేక ప్రజాసమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని,గతంలో టిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా,గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా,గ్రామ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా,తర్వాత మండల స్థాయి లో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకొని సమర్ధవంతమైన పాత్ర పోషించినట్టు చెప్పుకొచ్చారు.ప్రజాసమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని,స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాననే విషయాన్ని త్వరలోనే చెబుతానని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ లో పదవులను చేపట్టానని, స్థానిక రాజకీయాలతోనే సంతృప్తి చెందానని తెలిపారు.గ్రామస్థాయిలో చిల్లరగా ఉన్న రాజకీయ నేతలతో పోల్చుకునే స్థాయి తనది కాదని,అటువంటి వ్యక్తులను పరిగణనలోకి తీసుకోనని చెప్పారు. సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ విషయంలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రజలకు తెలియజేస్తానన్నారు. సర్పంచ్ కు పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్టు వివరించారు. సబ్ స్టేషన్ తండా ప్రజలకు ప్రతిరోజూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయితీ పరిధిలోని తాగునీరు, డ్రైనేజ్,ఇతర వ్యవస్థలపై పూర్తి అవగాహన ఉందని, సర్పంచ్ కు ఎన్నికై ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అరుదైన ఘనత

కేంద్ర ప్రభుత్వ అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపిక

- ఎస్పీ అశోక్ కుమార్‌తోపాటు పలువురు ఉన్నతాధికారుల అభినందనలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాతోనూ రఘుచందర్‌కు అనుబంధం
- వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు
- సిన్సియర్ ఆఫీసర్‌గా డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక గుర్తింపు..

అక్షరదర్బార్, జగిత్యాల : జగిత్యాల డీఎస్పీ దురిశెట్టి రఘుచందర్ మరో అరుదైన ఘనత సాధించారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ 2024 సంవత్సరానికిగాను అతి ఉత్కృష్ట సేవా పతకం ప్రకటించింది. పోలీస్ శాఖలో విశేష సేవలు అందించినందుకు, మావోయిస్టు కార్యకలాపాలను ధైర్యంగా ఎదుర్కొన్నందుకుగాను భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డుకు ఎంపికచేసింది. ఈమేరకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు డీఎస్పీ రఘుచందర్‌ను అభినందించారు. సిన్సియర్, డైనమిక్ ఆఫీసర్‌గా డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన దురిశెట్టి రఘుచందర్.. 29 సంవత్సరాలుగా పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతోనూ ఆయనకు అనుబంధం ఉంది. ఇక్కడ వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారనే పేరుంది. వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏసీపీగా పనిచేసిన కాలంలో ప్రజలు, ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.

మినీ వ్యాన్ యూనియన్ అధ్యక్షుడిగా సంపత్

కమిటీని ఎన్నుకున్న యూనియన్ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని మినీ వ్యాన్ అసోసియేషన్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులుగా కత్తెరపల్లి సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం వ్యాన్ ఓనర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులుగా సంపత్ ను ఉపాధ్యక్షులుగా కక్కెర్ల నాగరాజు, గౌర అధ్యక్షులుగా డోంకేనా శ్రీనివాస్, బస్కూరి ఐలయ్య, క్యాషియర్ గా బుర్ర సదానందం, ప్రధాన కార్యదర్శి సురుగురి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మురిపాల గోపాలరావు, కార్యవర్గ సభ్యులుగా అబ్బు ధర్మారెడ్డి, దండ్రి మోహన్, బెజ్జంకి మహేందర్, పూరంశెట్టి బిక్షపతి, నాగపురి రవీందర్, లింగాల రామారావు ఎన్నుకున్నట్టు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడలో కాటారం చిన్నారి ప్రతిభ

అక్షర దర్బార్, కాటారం : హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో బుధవారం జరిగిన ఎస్ ఎఫ్ ఏ స్పోర్ట్స్ ఫర్ ఆల్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం అండర్ – 10 ఆర్చరీ క్రీడా విభాగం లో కాటారం మండల కేంద్రానికి చెందిన రామిళ్ళ రాజశేఖర్ కూతురు అనయ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి లో సిల్వర్ మెడల్ సాధించింది.ఈ సందర్భంగా రామిళ్ల అనయను కాటారం గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

సిల్వర్ మెడల్ సాధించిన అనయ

16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత..

అక్షర దర్బార్, పరకాల: అక్రమంగా పీడీఎస్ బియ్యం డంపు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం. టాస్క్ ఫోర్స్ పోలీసులు 16 క్వింటాళ్ల బియ్యం పట్టుకుని సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన బయ్య కుమారస్వామి, పల్లెబోయిన అంజలి పీడీఎస్ బియ్యాన్ని డంపు చేశారని పక్కా సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. విచారణలో అతడు కంఠాత్మకూర్ పరిసర గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసి అధిక ధరకు రవాణా చేసి విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం దామెర పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఇన్ స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ఎస్సై శరత్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం డంపును పట్టుకున్న పోలీసులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఏపీకి పోవాల్సిందే..

- హైకోర్టులో ఐఏఎస్‌లకు చుక్కెదురు
- బదిలీ అయిన స్థానంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు
- లంచ్ మోషన్ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన ఉన్నత న్యాయస్థానం
- ఆమ్రపాలి సహా నలుగురు ఆఫీసర్లను రిలీవ్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, హైదరాబాద్ : కేంద్రం ఇటీవల బదిలీ చేసిన ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు. క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఐఏఎస్ అధికారులు రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, ఆమ్రపాలి కాటా, వాణీప్రసాద్, హరి కిరణ్, శివశంకర్, సృజన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై నేడు విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. క్యాట్ ఆదేశాలను సమర్థించింది. డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లను డిస్మిస్ చేసింది.

కీలక వ్యాఖ్యలు ..

లంచ్ మోషన్ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాసేవ కోసమే ఐఏఎస్‌లు ఉన్నారన్న హైకోర్టు.. కేంద్రం ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లాలని సూచించింది. ట్రిబ్యునల్ పిటిషన్ కొట్టేసిందని కోర్టులకు రావడం కరెక్ట్ కాదని పేర్కొంది. మరోవైపు క్యాట్‌లో నవంబర్ నాలుగో తేదీన విచారణ ఉందన్న ఐఏఎస్ అధికారుల తరుపు న్యాయవాది.. ఈ పదిహేను రోజుల పాటు రిలీవ్ చేయవద్దని కోరారు. అయితే స్టే ఇస్తూ పోతే ఈ వ్యవహారం ఎప్పటికీ తేలదన్న హైకోర్టు.. క్యాట్‌లోనూ సీనియర్ అధికారులు ఉంటారని పేర్కొంది. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సమస్య మరింత జఠిలం అవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. క్యాట్ ఆదేశాలను సమర్థిస్తూ ఐఏఎస్ అధికారుల పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

ఆ నలుగురు రిలీవ్ ..

తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నలుగురు ఐఏఎస్‌లను (ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, రొనాల్డ్ రోస్) ను రిలీవ్ చేయనుంది. ఆమ్రపాలి జీహెచ్ఎంసీ కమిషనర్‌గా కొనసాగుతుండగా.. మిగిలిన ముగ్గురు ఐఏఎస్‌లు మహిళా, శిశు సంక్షేమ శాఖ, టూరిజం, విద్యుత్ శాఖల ప్రధాన కార్యదర్శులుగా కొనసాగుతున్నారు. వీరి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం కొత్త వారిని నియమించనుంది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఎవరికి అవకాశం దక్కుతుందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

అర్హులైన జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు

- దీపావళి నాటికి సానుకూల నిర్ణయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి
- అకాడమీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, జర్నలిస్టు సంఘాలు, సొసైటీల బాధ్యుల సమావేశం

ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యేలు, జర్నలిస్టు సంఘాల నాయకులు

అక్షరదర్బార్, హన్మకొండ: జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల సమస్య కొలిక్కి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూలంగా స్పందించడంతో బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్ కే భవన్ లోని మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రేటర్ వరంగల్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సీఎం, రెవెన్యూశాఖమంత్రి సానుకూలమైన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. గతంలో సొసైటీలకు కేటాయించిన స్థలాలతో పాటు మరికొంత స్థలాన్ని సేకరించి అర్హులైన జర్నలిస్టులకు అందరికీ నివేశన స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సొసైటీల బాధ్యులు, యూనియన్ల నాయకులు కలిసి అర్హులైన జర్నలిస్టుల జాబితాను రూపొందించి అందజేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. అన్నీ కలిసి వస్తే దీపావళి పండుగ నాటికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. వివిధ యూనియన్ల నాయకులు, సొసైటీల బాధ్యులు, సిక్స్ మెన్ కమిటీ సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం అదనపు భూమి కోసం ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని చెప్పడం అభినందనీయమని అన్నారు. సమావేశంలో వివిధ యూనియన్ల, హౌసింగ్ సొసైటీల, సిక్స్ మెన్ కమిటీ బాధ్యులు వల్లాల వెంకట రమణ, సీహెచ్ సుధాకర్, బీఆర్ లెనిన్, పిన్నా శివకుమార్, బొక్క దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, బొల్లారపు సదయ్య, కక్కెర్ల అనిల్ కుమార్, ఎం.రాజేంద్ర ప్రసాద్, సోమనర్సయ్య, పి.వేణు మాధవ్, మదన్ మోహన్, దుర్గాప్రసాద్, కొండం రవీందర్ రెడ్డి, ఎస్.భాస్కర్ రావు, ఎం.రవీందర్ రావు, వసంత్, వహీద్ గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు

- సెంటర్లలో దొడ్డు, సన్న రకం ధాన్యం ధరల బోర్డులు
- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి
- పీఏసీఎస్ ల కార్యదర్శులు, సెంటర్ల ఇంచార్జులకు శిక్షణ

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలో ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దొడ్డు, సన్న రకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డు, సన్న రకం ధాన్యాల కొనుగోలుకు వేరువేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500లను బోనస్ ప్రకటించిందని, వాటి కొనుగోలులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో డిజిటల్ మైక్రో కాలిపర్స్, ప్యాడి క్లీనర్స్, డ్రయ్యర్స్ ను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యం బస్తాలకు ఎరుపు రంగు దారంతో, దొడ్డు రకం ధాన్యం సంచులకు ఆకుపచ్చ రంగు దారంతో కుట్లు వేయాలన్నారు. సన్నరకం ధాన్యం నింపే కొత్త సంచులను తిరగేసి ధాన్యం నింపిన అనంతరం వాటికి సంబంధించిన వివరాలను సంచులపై ఎస్ గుర్తుతో పాటు సెంటర్ నెంబర్ స్టెన్సిల్తో మార్క్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ అధికారులు అందించిన టోకెన్ ఆధారంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలును చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులతో పాటు ఫ్యాక్స్ కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు పాల్గొన్నారు.

కాటారంలో హైడ్రా తరహా చర్యలు తీసుకురావాలి

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి

అక్షర దర్బార్,కాటారం : కాటారంలో కొందరు బడాబాబులు చెరువులని కబ్జా చేసి పెద్ద పెద్ద భవంతులు నిర్మించారని అలాంటి వారిపై హైడ్రా తరహా యాక్ట్ తీసుకువచ్చి చర్యలు తీసుకోవాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, నాళాల కబ్జా చేస్తున్న అక్రమార్కులపై సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. కాటారం మండలకేంద్రంలోని ఎర్రకుంట, తిమ్మన్నకుంట చెరువులను కొందరు ఆక్రమించుకుని దర్జాగా కట్టడాలు నిర్మించుకున్నారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకొస్తామని మంతెన చిరంజీవి వెల్లడించారు.

ఆర్టీసీ బస్సులో
అతివలకు అవమానం..

- మహిళను తొక్కిన కండక్టర్.
- బస్సు ఎక్కాలంటే భయపడుతున్న మహిళలు..
- అడుగడుగునా అవహేళనలు, అవమానాలు..
- పట్టించుకోని అధికారులు..

అక్షర దర్బార్, పరకాల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అవమానించేలా మారింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయాలంటే తప్పనిసరిగా మహిళలు ఆధార్ కార్డు చూపించాలనే నిబంధనను ఆర్టీసీ యాజమాన్యం విధించింది. దీంతో ఆధార్ కార్డు చూపి మహిళలు, విద్యార్థినులు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అయితే ఆర్టీసీ కండక్టర్లు కొందరు మహిళల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఆధార్ కార్డు అప్డేట్ లేదంటూ.. కార్డుపై ఉన్న ఫొటో సరిగా లేదంటూ సాకులు చెబుతూ నోటికొచ్చినట్లు తిడుతున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు అధికంగా ప్రయాణాలు చేస్తున్నారని, వారి వల్ల బస్సులో 50 మంది ఎక్కాల్సింది 100 మంది ఎక్కుతున్నారని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని మహిళలు పేర్కొంటున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు మహిళలు వారి తల్లిగారింటికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు ఎక్కితే నిర్దాక్షిణ్యంగా మహిళలను అవహేళనకు గురిచేస్తూ ఇంకా ఎక్కడ బస్సు ఎక్కుతున్నారని, పుణ్యానికి వస్తే ఎక్కడికైనా వెళ్తారని ఆర్టీసీ కండక్టర్లు తిడుతున్న వైనం లేకపోలేదు. పరకాల బస్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కండక్టర్ ములుగు నుంచి ఒక మహిళ పరకాలకు బస్సులో వస్తుంటే కోపంతో ఆ మహిళను కాలితో తన్నిన సంఘటనపై పరకాల డిపో మేనేజర్ కు కంప్లైంట్ చేసినట్లు కూడా తెలిసింది. దీనిపై డిపో మేనేజర్ ఇప్పటివరకు ఆ కండక్టర్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జమ్మికుంట నుంచి పరకాలకు వచ్చే బస్సులో మహిళలను అవమానపరిచినట్లు పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. బస్సులో ప్రయాణించాలంటే భయపడుతున్నామని, అత్యవసరం అయితేనే బయటకు వెళుతున్న మహిళలను కూడా ఆర్టీసీ కండక్టర్లు ఒక అంటరాని వారిగా అవమాన పరుస్తున్నారని మహిళలు ఆవేదన చెందుతున్నారు. పరకాల నుంచి హనుమకొండకు అవసరాల కోసం మహిళలు వెళ్లాలంటే జంకుతున్నారని, ఆర్టీసీ బస్సులు కాకుండా ప్రైవేట్ వాహనాలను అనుసరించాల్సిన అవసరం వస్తుందని మహిళలు అంటున్నారు. ఇంత జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించే డ్రైవర్లు, కండక్టర్లపై నిఘా పెట్టకపోవడం, ఫిర్యాదు చేసినా పట్టించుకోపోవడంపై పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీ బస్సు పేరుతో ఆర్టీసీ డిపో మేనేజర్లు తక్కువ బస్సులను పంపించడంతో బస్సులు నిండుతున్నాయని కావాలనే బస్సులను తగ్గిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కసారి ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో మహిళ ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సులను పెంచి ప్రయాణికుల అందరికీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

- నగర మేయరు గుండు సుధారాణి
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నిర్వహణపై వార్డు ఆఫీసర్లకు శిక్షణ
- పారదర్శకంగా పరిశీలన జరపాలని ఆదేశం

అక్షరదర్బార్, వరంగల్: ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యూలేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకమని వరంగల్ నగర మేయరు గుండు సుధారాణి అన్నారు. బుధవారం వార్డు ఆఫీసర్లతో జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయరు పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయరు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లకు చెందిన వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలన జరపాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 12 బృందాలచే కొనసాగుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడానికి వార్డు అధికారులను ఇందులో భాగస్వామ్యులను చేయడం జరుగుతున్నదని అన్నారు. గ్రేటర్ నగర పరిధిలో సుమారు 80 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలన జరపాల్సి ఉందని, ఇందుకోసం ఒక్కో వార్డు అధికారి సుమారు 1400 దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని, పరిశీలన వేగవంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించుటకు పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు అధికారులకు సహకరించి పరిశీలన సందర్భంలో సూచించిన ధృవ పత్రాలను అందజేయాలని మేయర్ తెలిపారు. అంతకు ముందు బల్దియా కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వార్డు అధికారులకు దరఖాస్తుల పరిశీలన విధానాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు దృశ్య మాధ్యమం ద్వారా సంపూర్ణంగా వివరించి వార్డ్ ఆఫీసర్లు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి , ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,   డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీపీఎస్ లు ఏర్షాద్, శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

కొయ్యూర్ లో కార్డెన్ సెర్చ్

హాజరైన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షర దర్బార్ మల్హార్ : యువత గుట్కా,గజాయ్,గుడుంబా తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, సైబర్ నేరాలపై కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాటారం డీఎస్పీ, సీఐ నాగార్జున రావు హాజరై మాట్లాడారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గంజాయి, గుట్కా, గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మత్తుకు అలవాటై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. చదువుల్లో ఆటల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. అనంతరం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి పత్రాలు లేనివి సిజె చేసి,ఉన్నవి వదిలేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై
టాస్క్‌ఫోర్స్ ఉక్కు పాదం

- నిత్యం తనిఖీలతో అక్రమార్కుల గుండెల్లో గుబులు
- నిన్న 4.19లక్షలు, నేడు 12.81లక్షల విలువైన బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, పరకాల/ నెక్కొండ : పరకాలలో రెండు రోజుల నుండి టాస్క్ ఫోర్స్, పరకాల పోలీసులు మూకుమ్మడిగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నారు. పరకాలతో పాటు నడికూడ మండలాల్లో అధికారుల దాడులతో బియ్యం అక్రమ రవాణా చేస్తున్న అక్కమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది. నిన్న పరకాల , నడికూడ మండలానికి చెందిన 161 క్వింటాల బియ్యాన్ని పట్టుకొని అరెస్ట్ చేయగా, బుధవారం అత్యధికంగా 512 క్వింటాల బియ్యాన్ని పరకాల పట్టణంలోని శ్రావణ్ కుమార్ బిన్ని రైస్ మిల్లులో పట్టుకున్నారు. రైస్ మిల్ యజమాని రామిని శివ కుమార్ రైస్ మిల్లులో బియ్యాన్ని నిల్వ ఉంచాడన్న పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు దాడి చేసి సుమారు రూ.12,81,250 విలువ గల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి పౌరసరఫరాల శాఖకు సరఫరా చేసి లబ్ధి పొందుతున్నట్లు తెలిసింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించారు. దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్, ఎస్సైలు దిలీప్ కుమార్, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండలో..

అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. నెక్కొండ మండలం అప్పల్ రావుపేట గ్రామానికి చెందిన గోనె ఆనందం మండలంలోని పలు గ్రామాల నుండి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని సుమారు 22 కింటాళ్లు నిల్వ చేయగా, స్థానికుల సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు బియ్యం నిల్వ ఉంచిన ఇంటిపైదాడి చేసి 22 కింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు టీవీఎస్ ఎక్సెల్ టూవీలర్ ని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. దీంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు